నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 20, మే 2023 16 పేజీలు





## తెలంగాణ వైపు చూస్తున్న ఇతర రాష్ట్రాలు

**: మంత్రి జగదీశ్‌రెడ్డి**

తిరుమలగిరి 19 ప్రభాతవార్త

తెచ్చుకున్న తెలంగాణలో సాధించిన అభివృద్ధిని చూసి అన్ని రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, ఎంపి బడుగుల

2లో...




# నవంబర్ చివరి నాటికి అసెంబ్లీ ఎన్నికలు

- సెప్టెంబర్‌లో ఎన్నికల నోటిఫికేషన్
- కాంగ్రెస్ పార్టీ హయాంలోనే కోదాడ అభివృద్ధి
- 50 వేల ఓట్ల మెజార్టీ తగ్గినా రాజకీయాల నుండి తప్పుకుంటా
- వడ్డీతో సహా తీర్చుకోవాల్సిన టైం వస్తుందని ఉత్తమ్ హెచ్చరిక

కోదాడ రూరల్, మే 19 ప్రభాతవార్త

తెలంగాణ శాసనసభ ఎన్నికలు నవంబర్ చివరి నాటికి జరగడం ఖాయమని నాయకులు, కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధం కావాలని టిపిసిసి మాజీ అధ్యక్షుడు, నల్లగొండ ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సెప్టెంబర్ నెలలో ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని, కోదాడ నియోజకవర్గంలో తాను 50 వేల ఓట్ల మెజార్టీకి ఒక్క ఓటు తగ్గినా తాను రాజకీయాల నుండి తప్పుకుంటానన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే కోదాడ అభివృద్ధి జరిగిందన్నారు. కోదాడలో ఇప్పుడు మొత్తం స్యాండ్, ల్యాండ్, మైన్స్, వైన్సే కాకుండా బిఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్తగా మట్టి ట్యాక్స్ కూడా వసూలు చేస్తున్నారని విమర్శించారు. మాకు పిల్లలు లేరు,

2లో...



**చిట్యాల రూరల్, ప్రభాతవార్త**

**కొత్తగా ఆహార భద్రత కార్డుల జారీ, పేర్ల నమోదుపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎటూ తేల్చకపోవడంతో పుట్టింటి నుండి మెట్టింటికి వెళ్లి కొత్త కోడళ్లకు శాపంగా మారింది. ఇంటి పేరు మారినా కూడా రేషన్ కార్డులో మాత్రం పేరు నమోదు కావడం లేదు. దీంతో చిట్యాల మండల వ్యాప్తంగా వందల మంది కొత్త కోడళ్లు పేర్లు నమోదుకు, కొత్త కార్డులకు ధరఖాస్తు చేసుకుని ఎదురుచూస్తున్న నేపథ్యంలో ప్రభాతవార్త ప్రత్యేక కథనం...**

# రేషన్ కార్డులు రావు.. పేర్లు నమోదు కావు

2లో..

మూడేళ్ల క్రితం ప్రభుత్వం రేషన్ కార్డుల పంపిణీ చేపట్టినా పూర్తి స్థాయిలో అందజేయలేదు. అప్పటికే ధరఖాస్తు చేసుకున్న వారిలో కొందరికి మాత్రమే ఆహార భద్రతా కార్డులను అందజేశారు. అప్పటి నుండి ధరఖాస్తులకు ప్రభుత ్వం ఎలాంటి అనుమతులు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. మరో వైపు రేషన్ కార్డు కలిగి ఉన్న వారు పేర్ల మార్పులు చేర్పుల కోసం ధరఖాస్తు చేసుకుని కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. మృతి చెందిన, కొత్తగా పెళ్లయిన వారి పేర్ల తొలగింపు ప్రక్రియ మాత్రం నిరంతరం కొనసాగుతుంది. కానీ చేర్పులకు మాత్రం ఎలాంటి అవకాశం ఇవ్వడం లేదు. పేరు నమోదుకు ఆన్‌లైన్‌లో ఆప్షన్‌ను ప్రభుత్వం లాక్ చేయడంతో సమస్య ఏర్పడుతుంది. ఏళ్లు గడుస్తున్నా ఈ సమస్యకు పరిష్కారం లభించడం లేదు. రేషన్ కార్డు అనేక ప్రయోజనాలకు

వివరాలు 2లో..



2లో..

# ఫలించిన వీఆర్ఏల పోరాటం

**సర్వీస్ క్రమబద్ధీకరణకై ప్రభుత్వ హామీ**

**శ్రమకు ఫలితం దక్కిందన్న వీఆర్ఎలు**

**కెసిఆర్ ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం**

నడిగూడెం, ప్రభాతవార్త

రెవిన్యూ వ్యవస్థకు పునాధి. భాద్యతలు కొండంత, వేతనాలు గోరంత. చాలీచాలని వేతనాలతో కుటుంబాల పోషణ భారమైనప్పటికీ నెట్టుకొస్తున్నారు. గ్రామాల్లో చీమ చిటుక్కుమన్నా అధికారులకు సమాచారం ఇవ్వాల్సిందే. నిత్యం గ్రామాల్లో అందుబాటులో ఉంటారు. దశాబా ్దల తరబడి విధి నిర్వహణలో ఆటుపోట్లు ఎదుర్కొన్నారు. జానెడు పొట్ట కోసం జెర్రిపోతుల ఆట అన్నట్లుగా అవాంతరాలను అధిగమిస్తూ అధికారులకు విధేయతగా ఉంటూ చెప్పిన పనులు తూచా తప్పకుండా చేస్తున్నారు. సమస్యలు పరిష్కరించాలని పలు దఫాలుగా పోరాటాలు చేపట్టారు. సర్వీస్ క్రమబద్ధీకరించాలని నిరవధిక సమ్మెలు చేశారు. ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం సర్వీస్ క్రమబద్ధీకరణకు కేబినెట్ సమావేశంలో నిర్ణయించడంతో వీఆర్ఏల సుదీర్ఘ పోరాటానికి ఫలితం లభించింది. దశాబ్దాల తరబడి రెవిన్యూ శాఖలో పనిచేస్తున్న గ్రామ రెవిన్యూ సహాయకులు(వీఆర్ఏ) సర్వీస్ క్రమబద్ధీకరిస్తున్నట్లు రాష్ట్ర కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి

# న్యాయవాదులు ఎప్పటికప్పుడు వృత్తిలో నవీకరణ చెందాలి

**-శిక్షణా తరగతులు యువ న్యాయవాదులకు ఎంతగానో దోహదపడతాయి**

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాల భాస్కరరావు**

భువనగిరి, ప్రభాతవార్త :

న్యాయవాదులు నిరంతరం తమను నవీకరణ చెందాలని అందుకు ఇలాంటి శిక్షణ తరగతులు ఎంతగానో దోహదపడతాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బాలబాస్కర్ రావు అన్నారు. ఐఎల్‌పీఏ యాదద్రి భువనగిరి జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో యువ న్యాయవాదులకు వివిధ చట్టాలపై వివేరా హోటల్స్ కాన్ఫరెన్స్ హాల్లో రెండు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ తరగతులను ప్రధాన న్యాయమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. శిక్షణ తరగతులను



2లో...

## రేషన్ కార్డులు రావు....
## పేర్లు నమోదు కావు

**కొత్త కార్డులు, నమోదు కోసం తప్పని నిరీక్షణ....**

చిట్యాల మండలంలో 30 రేషన్ దుకాణాలు ఉండగా 51,088 మంది ఆహార భద్రతా కార్డులు కలిగి ఉన్నారు. వీరందరికీ ప్రభుత్వం ప్రతి నెలా రూపాయికే కిలో బియ్యం ఇస్తుండగా కరోనా ప్రభావంతో రెండేళ్లుగా బియ్యం ఉచితంగా పంపిణీ చేసింది. కొత్తగా పెళ్లి చేసుకున్న వారికి కార్డులు ఇవ్వకపోవడం, పుట్టిన పిల్లల పేర్లను కార్డులో చేర్చే అవకాశం ఇచ్చిన వాటికి ఆమోదం లభించకపోవడంతో మండలంలో వందలాది మంది చౌకధరల బియ్యం పొందలేకపోతున్నారు. జూలై 2021లో కొత్తగా కార్డులు ఇచ్చినా గతంలో ధరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే అవకాశం కల్పించారు. ఒక్కరి పేరును కూడా కొత్తగా చేర్చలేదని రెవిన్యూ అధికారులు చెబుతున్నారు. మండలంలో పేరు నమోదుకు నిరీక్షిస్తున్న వారి సంఖ్య వేయికి పైగానే ఉంటుంది. కొత్తగా పెళ్లి అయి వేరే కాపురం ఉంటున్న వారి కొత్త కార్డుల ధరఖాస్తులు స్వీకరించకపోవడంతో ఎంతో మంది నిరీక్షిస్తున్నారు.

**ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి: జక్కర్తి శ్రీనివాసులు, తహసీల్దార్ చిట్యాల**

మండలంలో లబ్దిదారులకు కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. మూడేళ్ల కిందట కొన్ని రేషన్ కార్డులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. అప్పటి నుండి పేర్ల నమోదు, మార్పులు, చేర్పులకు సంబంధించి ఎలాంటి అనుమతులు రాలేదు. ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నాం. శాఖాపరంగా మార్గదర్శకాలు వస్తే అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటాం.



**ఏళ్లుగా చౌకధరల బియ్యం పొందలేకపోతున్నాం: గరిషె స్వప్న, దరఖాస్తుదారురాలు, గుండ్రాంపల్లి**



నా పేరు గరిషె స్వప్న, భర్త లింగస్వామి. గుండ్రాంపల్లి గ్రామం. పుట్టినింటి నుండి మెట్టినింటికి వచ్చి ఎనిమిదేళ్లు అవుతుంది. నాకు భర్తతో పాటు ఏడేళ్ల కుమార్తె ఉంది. మా అత్తగారి రేషన్ కార్డులోని మా ఆయన పేరును తొలగించి ఏడేళ్ల క్రితం కొత్త కార్డు కోసం ధరఖాస్తుల చేసుకున్నాము. ఏళ్ల గడుస్తున్నా నేటికీ కార్డు రాలేదు. దీంతో మా కోటాకు సంబంధించిన చౌకధరల బియ్యం పొందలేకపోతున్నాము. అధికారులను తరుచూ అడుగుతున్నా ఎప్పుడు వస్తాయో చెప్పలేమని, ప్రభుత్వం నుండి అనుమతులు రావాలని బదులిస్తున్నారు. ఫలితంగా పలు సంక్షేమ పథకాలు సైతం అందజేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయాలని కోరుతున్నాం.

## తెలంగాణ వైపు చూస్తున్న అన్ని రాష్ట్రాలు

(మొదటి పేజీ తరువాయి..)

లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శుక్రవారం మున్సిపాల్టీ కేంద్రంలోని పాత గ్రామం నుండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం తిరుమలగిరి మండల బిఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ గోదావరి జలాలతో తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాల్లో చెరువులను నింపి చివరి భూమి వరకు నీరు అందించిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందన్నారు. ఆనాడు భీంరెడ్డి నర్సింహారెడ్డి నోట తెలంగాణ మాట విన్నామని ఇప్పుడు ప్రత్యేక రాష్ట్రాన్ని కెసిఆర్ ఉద్యమం ద్వారా కొట్లాడి తెచ్చుకున్నామని చెప్పారు. తెచ్చుకున్న తెలంగాణను అబివృద్ధిపథంలో ముందుకు నడిపించడానికి ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని వాటి ఫలాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుతున్నాయని చెప్పారు. బిజెపి పార్టీ పరిపాలించే రాష్ట్రాల్లో కూడా 24 గంటల ఉచిత విద్యుత్ లేదని మీటర్లతో బిల్లులు వసూలు చేస్తున్నారని చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గంలో గతంలో కక్షలు, కొట్లాటలు చంపుకోవడం వంటివి ఉండేవని నేడు ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఉన్నారని చెప్పారు. ప్రజలు గాదరి కిషోర్‌కుమార్‌ను 50 వేల ఓట్ల మెజార్టీతో మూడోసారి గెలిపించాలని అన్నారు. అభివృద్ధిలో ముందున్న తెలంగాణ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ కెసిఆర్ సచ్చుడు, తెలంగాణ వచ్చుడు అనే నినాదంతో సాధించుకున్న తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి అన్ని రాష్ట్రాలు తెలంగాణ అభివృద్ధి వైపు చూసే విధంగా అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ చెప్పారు.

రైతులకు రైతు భీమా, రైతు బంధు, 24 గంటల ఉచిత కరెంట్ పేదింటి ఆడబిడ్డకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కెసిఆర్ కిట్, మిషన్ భగీరథ ద్వారా మంచినీళ్లు, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడికతీత పనులు, ఎండకాలంలో కూడా చెరువుల్లో నీళ్లు ఉన్నాయంటే ఘనత కెసిఆర్‌దేనని చెప్పారు. తిరుమలగిరి మండలంలో 49,250 ఆసరా పింఛన్లు, 18250 మందికి సిఎం రిలీఫ్ ఫండ్ కింద ఆర్థికసాయం అందించామని చెప్పారు.

తుంగతుర్తి నియోజకవర్గంలో 316 బూత్‌లు ఉన్నాయని ఒక్కొక్క బూత్‌లో 100 మందికి చొప్పున నియమించుకొని కిందిస్థాయిలో బిఆర్‌ఎస్ పార్టీ పటిష్టం కోసం అందరూ కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మెన్ గుజ్జ దీపిక యుగందర్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు రఘునందన్‌రెడ్డి, మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని సతీష్ స్రవంతి, ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత, పిఏసిఎస్‌చైర్మెన్ పాలేపు చంద్రశేఖర్, బిఆర్‌ఎస్ పట్టణశాఖ అధ్యక్షులు తిరుమని యాదగిరి, వైస్ ఎంపిపి బొద్దు సుజాత, జడ్పిటిసి దూపటి అంజలి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కర్ణాకర్, మాజీ ఎంపిపి సతీష్‌కుమార్, ఎస్‌టి సెల్ మండల అధ్యక్షుడు యాకుబ్‌నాయక్, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మున్సిపల్ కౌన్సిల్లు, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నవంబర్ చివరి నాటికి అసెంబ్లీ ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి..)

కోదాడ నియోజకవర్గ ప్రజలటే తమ పిల్లలు అన్నారు. 1994లో నేను మొదటి సారి కోదాడ నుండి పోటీ చేసి ఓడిపోయినా అప్పటి నుండి ఏ హోదాలో ఉన్నా కోదాడ ప్రాంతాన్ని కంటికి రెప్పలా చూసుకుంటు న్నానన్నారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో అధికారుల తీరుపై ఆయన మండిపడ్డారు. అధికారులను ఈ వేదిక నుండి హెచ్చరిస్తున్నా వడ్డీతో సహా తీర్చుకోవాల్సిన టైం వస్తుందని హెచ్చరించారు. ఇటీవల తాను, పద్మావతిరెడ్డి పార్టీ మారుతున్నామని పనిగట్టుకుని కొందరు చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఖండించారు. యాదృచ్ఛికంగా ఎయిర్‌పోర్టులో కలిసిన విషయాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేశారన్నారు. కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సోషల్ మీడియా ద్వారా ప్రజలను ప్రభావితం చేయాలన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి కార్యకర్తలను ఉత్తేజపరుస్తూ మాట్లాడారు. సమావేశానికి ముందు సర్వమత ప్రార్థనలు, పూజలు నిర్వహించారు. ఈ సమావేశంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, ఆకుల లలిత, పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు, మాజీ సర్పంచ్ పార సీతయ్య, నాయకులు కందుల కోటేశ్వరరావు, గంధం యాదగిరి, షాబుద్దీన్, మండల అధ్యక్షుడు వరప్రసాద్‌రెడ్డి, ఆవుదొడ్డి ధనమూర్తి, రజనీకాంత్, బాజాన్, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫలించిన వీఆర్ఏల పోరాటం

(మొదటి పేజీ తరువాయి..)

కెసిఆర్ ప్రకటించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా శుక్రవారం పలు చోట్ల కెసిఆర్ ఫ్లెక్సీలకు క్షీరాభిషేకాలు నిర్వహించారు. రాష్ట్రంలో 23 వేల మంది వీఆర్‌ఏలు ఉన్నారు. ఇందులో 3 వేల మంది డైరెక్ట రిక్రూట్‌మెంట్ అయ్యారు. ముఖ్యమంత్రి కెసిఆర్ హామీతో మిగిలిన 20 వేల మంది వీఆర్‌ఏల సర్వీస్ క్రమబద్దీకరణ కానుంది. తాము పడిన శ్రమకు ఫలితం దక్కిందని, పోరాటానికి సమస్య పరిష్కారమైందని వీఆర్‌ఏలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. 2022, మార్చి 15న సీఎం కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా వీఆర్‌ఏల సర్వీస్ క్రమబద్దీకరిస్తామని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. హామీ అమలులో జాప్యం జరగడంతో వారు ఆందోళనకు సిద్దమయ్యారు. 2022, జూలై 20 నుండి 24 వరకు రాష్ట్రంలోని కలెక్టర్ కార్యాలయాల ముందు రిలే దీక్షలు చేశారు. అదే సంవత్సరం జూలై 25 ను ండి నిరవధిక సమ్మె చేపట్టారు. 80 రోజుల పాటు రోజుకొక కార్యక్రమాన్ని చేపట్టి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. ఈలోపు మునుగోడు ఉప ఎన్నిక రావడంతో ఎన్నికల అనంతరం సమస్యను పరిష్కరిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. 2022, అక్టోబర్ 12 వరకు నిరవధిక సమ్మె కొనసాగించారు. తుదకు అప్పటి ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ సోమేష్‌కుమార్ వీఆర్‌ఏ సంఘ రాష్ట్ర స్థాయి ప్రతినిధులతో చర్చలు జరిపి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ప్రభుత్వం తరపున హామీ ఇవ్వడంతో అక్టోబర్ 12న వారు నిరవధిక సమ్మెను విరమించారు. ఇచ్చిన హామీ అమలు జరగడంతో వారు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. వీఆర్‌ఏలు ఉద్యోగ భద్రత, సమయపాలన లేక సెలవులు ఇవ్వక కనీస వేతనాలు అందక, పెన్షన్ ఇవ్వక, పదోన్నతులు కల్పించక, ఈఎస్ఐ సౌకర్యం లేకపోవడం, హెల్త్ కార్డులు, పెన్షన్ ఇవ్వకపోవడంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సర్వీస్ క్రమబద్దీకరణతో వారి ఇబ్బందులు తొలగనున్నాయి. మొదట్లో వారిని గ్రామ మస్కూర్ అనే వారు. నెలకు రూ. 350 వేతనం చెల్లించేవారు. ఆ తరువాత విలేజ్ సర్వెంట్స్‌గా పేరు మార్చి నెలకు రూ. 3500 వేతనం చెల్లించారు. ఆ తరువాత గ్రామ రెవిన్యూ సహాయకులుగా పేరు మార్చి నెలకు రూ. 10,500 వేతనం చెల్లిస్తున్నారు. ప్రస్తుతం అదే వేతనం కొనసాగుతుంది. సర్వీస్ క్రమబద్దీకరణతో వేతనాలు కూడా పెరిగి ఇబ్బందులు తీరనున్నాయి. ఇదిలా ఉండగా విద్యార్హతల ఆధారంగా పలు శాఖల్లో వారిని నియమించనున్నట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రెవిన్యూ, పురపాలక, నీటి పారుదల, విద్య, జిల్లా పరిషత్, మిషన్ భగీరథ, వైద్య కళాశాలలు తదితర శాఖల్లో నియమించాలని ఆదేశించారు. అంతే కాకుండా పే స్కేల్ ఇస్తూ తదుపరి పదోన్నతులు వచ్చేలా సర్దుబాటు చేయాలని రెవిన్యూ ఉన్నతాధికారులను రాష్ట్ర కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి ఆదేశించారు. వారి విద్యార్హతల ప్రకారం నచ్చిన శాఖను ఎంచుకునే అవకాశం కూడా కల్పిస్తున్నారు. రెగ్యులర్ పే స్కేల్ ఇచ్చినప్పటికీ రెవిన్యూ శాఖలోనే కొనసాగించాలని తెలంగాణ రెవిన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్(ట్రెసా) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ ప్రక్రియ అంతా తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లోపు పూర్తిగావించాలని ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్ర కేబినెట్‌లో ఆదేశించారు. దీంతో వీఆర్‌ఏల సమస్యలన్ని పరిష్కారానికి మార్గం సుగుమం అయింది.

## న్యాయవాదులు ఎప్పటికప్పుడు వృత్తిలో నవీకరణ చెందాలి

**భువనగిరి, ప్రభాతవార్త :**

న్యాయవాదులు నిరంతరం తమను నవీకరణ చెందాలని అందుకు ఇలాంటి శిక్షణ తరగతులు ఎంతగానో దోహదపడతాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బాలబాస్కర్‌రావు అన్నారు. ఐఎల్‌పిఏ యాదద్రి భువనగిరి జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో యువ న్యాయవాదులకు వివిధ చట్టాలపై వివేరా హోటల్స్ కాన్ఫరెన్స్ హాల్లో రెండు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ తరగతులను ప్రధాన న్యాయమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. శిక్షణ తరగతులను ఏర్పాటు చేసిన ఐఎల్పీఏ జిల్లా యూనిట్‌ను అభినందించారు. ఐఎల్‌పిఏ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు గజ్జల వెంకటరెడ్డి అధ్యక్షన జరిగిన శిక్షణ తరగతులలో భువనగిరి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ కే.మురళిమోహన్‌రావు మాట్లాడుతూ .. న్యాయవాదులు ఎంతో సుశిక్షుతులైతే న్యాయవ్యవస్థ అంత మెరుగ్గా న్యాయానిన అందించగలదన్నారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ డి.నాగేశ్వరరావు మాట్లాడుతూ .. ఇలాంటి శిక్షణ శిబిరాలు అన్ని జిల్లా కేంద్రాలలో ఏర్పాటు చేయాలని ఐఎల్‌పిఏ నాయకత్వానికి సూచిస్తూ వారి కృషిని అభినందించారు. అదేవిధంగా తెలంగాణ బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ కే.సునీల్‌గౌడ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ గోరుపల్లి శ్రీనివాస్‌గౌడ్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మల్లెల సౌజన్య, భువనగిరి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగారం అంజయ్య ఐఎల్‌పిఏ చేస్తున్న కృషిని అభినందించడమే కాక తన చేయూతను రాష్ట్ర వ్యాప్తంగా అందిస్తామన్నారు. భువనగిరి బార్ అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట కాక తన చేయూతను రాష్ట్ర వ్యాప్తంగా అందిస్తామన్నారు. భువనగిరి బార్ అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట్ జీ.వెంకటేశ్వర్లు, ఐఎల్‌పిఏ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పొన్నం విజయదేవరాజుగౌడ్, అతిథులుగా విచ్చేసి న్యాయవాదులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ శిక్షణ శిబిరానికి అయ్యే ఖర్చునంతా నాగారం అంజయ్య భరించి యువ న్యాయవాదులకు అండగా నిలిచారని న్యాయమూర్తులు అభినందించారు. ఐఎల్‌పిఏ తరుపున అధ్యక్షులు విజయదేవరాజ్, ఇతర న్యాయవాదులు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఐఎల్‌పిఏ అడ్వకేట్స్ సిద్ది రాములు, సామ్సన్ గాంగేయుడు, లక్ష్మీదేవి, సురేష్‌కుమార్, మల్లేష్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



## ఎంపిటిసి కుటుంబానికి కోమటిరెడ్డి ఆర్థిక సాయం

చిట్యాల రూరల్, మే 19 (ప్రభాతవార్త)



చిట్యాల మండలం సుంకెనపల్లి గ్రామానికి చెందిన గుండ్రాంపల్లి - 2 ఎంపిటిసి సభ్యుడు మర్రి వెంకటేశం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి పంపించిన రూ. 50 వేల నగదును టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి దైద రవీందర్, మండ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహలు బాధిత కుటుంబానికి అందజేశారు. అనంతరం వెంకటేశం చిత్రపటానికి పూలు వేసి అంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. వారి వెంట సింగిల్‌విండో డైరెక్టర్ దోర్నాల రామచంద్రం, నాయకులు షేక్ ఇబ్రహీం, గోపగోని సత్తయ్య, గంగాపురం ఈశయ్య, మర్రి రవీందర్, లింగయ్య, కృష్ణ, బుంగ కిరణ్, బాలరాజు, సాయికుమార్, విజయ్, శివ, చరణ్, పవన్, మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మెరిట్ స్కాలర్‌షిప్‌కు గుండ్రాంపల్లి విద్యార్థుల ఎంపిక

చిట్యాల రూరల్, మే 19 (ప్రభాతవార్త)



కేంద్ర ప్రభుత్వం 8వ తరగతి విద్యార్థులకు గతేడాది డిసెంబర్ నెలలో జాతీయ స్థాయిలో నిర్వహించిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌కు చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు, గ్రామ సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహల కుమారుడు రత్నం లోకేష్, షేక్ గౌసియా ఫరీద్‌ల కుమారుడు షేక్ ఖాజాలు ఉత్తమ మార్కులు సాధించి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్నూరు నర్సింగరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఏటా రూ. 12 వేలు చొప్పున స్కాలర్‌షిప్ అందుతుందన్నారు. విద్యార్థులను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

## ఆర్థిక సాయం అందజేత

చిట్యాల రూరల్, మే 19 (ప్రభాతవార్త)

చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన చిన్నం బీరయ్య



అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహాన్ని బిఆర్‌ఎస్ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహగౌడ్‌లు పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి దహన సంస్కారాల నిమిత్తం రూ.5 వేలు నగదు ఆర్థిక సాయంగా అందజేశారు. నివాళులర్పించిన వారిలో సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ పాపయ్యలు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కాటం సత్తయ్య, దేవస్థానం మాజీ చైర్మన్ గోలి గణేష్, సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ ఏనుగు రఘుమారెడ్డి, ఏనుగు పద్మారెడ్డి, కర్నాటి మల్లారెడ్డి, అంజిరెడ్డి, దేశబోయిన మల్లేష్, గోలి మహేష్, కూరాకుల సురేష్, అంశల శ్రవణ్, దేశబోయిన లింగస్వామి, మేడి రాజు, మల్లేష్, నరసింహ. సైదులు, నరేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచుల వివాహానికి కంచర్ల సోదరుల ఆర్థిక చేయూత

చిట్యాల రూరల్, మే 19 (ప్రభాతవార్త)



నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డిలు తమ తండ్రి కంచర్ల మల్లారెడ్డి జ్ఞాపకార్థం మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో ఇటీవల 21 మంది ఆడపడుచులు వివాహం చేసుకోగా పసుపు, కుంకుమల కింద ఒక్కో ఆడపడుచు కుటుంబానికి రూ. 30 వేల చొప్పున మొత్తం రూ. 6.30 లక్షల విలువైన చెక్కులను పంపిం చారు. ఈ చెక్కులను జడ్పీటీసి సుంకరి ధనమ్మ యాదగిరిగౌడ్, సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి పెద్దబోయిన సత్తయ్య యాదవ్‌లు స్థానిక నాయకులతో కలిసి లబ్దిదారుల కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 2009 స ంవత్సరం నుండి ఇప్పటి వరకు వివాహం చేసుకున్న 511 మంది ఆడపడుచులకు సుమారు రూ. 1.26 కోట్లు ఆర్థిక సాయంగా అందజేశారని తెలిపారు. గ్రామ ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక సాయం చేస్తున్న కంచర్ల సోదరులకు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉయ్యాల లింగయ్య, బిఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజుగౌడ్, నాయకులు ఆవుల నర్సింహ, సాగర్ల భిక్షం, సుంకరబోయిన చిన్న నర్సింహ, ఏరుకొండ నర్సింహ, ఎలిమినేటి హరిప్రసాద్, బెలిజ సత్యం, పాకాల లింగస్వామి, సాగర్ల గంగరాజు, పాలకూరి నర్సింహ, ఉయ్యాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అంధత్వ నిర్మూలనే లక్ష్యం

చిట్యాల రూరల్, మే 19 (ప్రభాతవార్త)



సంపూర్ణ అంధత్వ నిర్మూలనే బిఆర్‌ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఎంపిపి కొలను సునీత వెంకటేష్‌గౌడ్‌తో కలిసి రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సునీత మాట్లాడుతూ కంటి వెలుగు పథకం పేద ప్రజల గుండెల్లో వెలుగులు నింపిందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అవసరమైన వారికి అద్దాలు, మందులు ఉచితంగా ప్రభుత్వమే అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఉబ్బు నర్సింహ, ఉపసర్పంచ్ ఆనగంటి కిరణ్‌కుమార్, పంచాయితీ కార్యదర్శి మౌనిక, సూపర్‌వైజర్ శ్యామల, కంటి వెలుగు వైద్యాధికారి లావణ్య, ఎఎన్‌ఎం సరస్వతి, సాయివాణి, ఆప్తమెట్రిస్టు వసీం, ఆశా కార్యకర్తలు అరుణ, స్వాతి, మమత, స్వప్న, కోఆప్షన్ సభ్యులు అంతటి వెంకటేష్‌గౌడ్, ఆర్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ అంతటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేల ఆరోగ్యాన్ని పరిరక్షించాలి - అసిస్టెంట్ డైరక్టర్ వెంకటరావు

గరిడేపల్లి, మే19 (ప్రభాతవార్త)

రైతులు నేల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్ టెన్షన్ మేనేజ్‌మెంట్ అసిస్టెంట్ డైరక్టర్ డాక్టర్ బి.వెంకటరావు సూచించారు. మండలంలోని గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో మేనేజ్ హైదరాబాద్ వారి ఆర్థిక సహకారంతో నేల ఆరోగ్య పరిరక్షణ, ప్రకృతి వ్యవసాయంపై శుక్ర వారం జరిగిన ఒకరోజు అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతులు సహజ వ్యవసాయంతో భూసారపరిరక్షణకు కృషిచేయాలని కోరారు. తక్కువ ఖర్చుతో తయారయ్యే జీవ ఉత్పత్తులు రసాయినిక మందులతో సమానంగా పని చేస్తాయని తెలిపారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా భూసారం అభివృద్ధి చెందుతుందని, అలాంటి సేంద్రియ వ్యవసాయాన్ని అందరు చేపట్టే విధంగా సిద్ధం కావాలన్నారు. కెవికె సీనియర్ శాస్త్రవేత్త బి.లవకుమార్ మాట్లాడుతు రైతులు ఎరువులు, క్రిమిసంహారక మందులను




విపరీతంగా వాడటంతో ఖర్చు పెరిగి ఆదాయం తగ్గిపోతుందని తెలిపారు. రైతులు సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల ఖర్చు తగ్గి నేల ఆరోగ్యం పెంపొందుతుందని తెలిపారు. సేం ద్రియ వ్యవసాయంతో పండించే పంట నాణ్యత ప్రమాణాలతో ఉంటుం దని దీంతో పంటకు అధికధర లభిస్తుందని తెలిపారు. వీరితో పాటు పలువురు కెవికె శాస్త్రవేత్తలు మాట్లాడుతు ప్రతిసారి పంటవేసే ముందు మట్టి నమూనాను పరీక్షించి అనంతరం వేసే పంటకు అవసరమైనంత మోతాదులోనే ఎరువులు వాడుకోవాలని తెలిపారు. మట్టి పరీక్ష చేసే విధానాన్ని రైతులకు తెలిపారు. వ్యవసాయంలో పాటించాల్సిన పద్ధతులు సేంద్రియ జీవన ఎరువుల వాడకం లాభాలపై వివరించారు. సమగ్రసస్యరక్షణతో పర్యావరణానికి మేలు కలుగటమే కాకుండ రైతులు రసాయినిక ఎరువులు, పురుగుమందులు వాడటం చాలావరకు తగ్గించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మేనేజ్ ఫ్యాకల్టీ డాక్టర్ కె.నరేష్, కంపసాగర్ మృతిక శా స్త్రవేత్త డాక్టర్ కె.చంద్రశేఖర్, కెవికె శాస్త్రవేత్త కిరణ్, బేయర్ టెరిటరీ మేనేజర్ లక్ష్మీనారాయణ, శా స్త్రవేత్తలు ఏ.కిరణ్, నరేష్, ఆదర్శ్‌తో పాటు వివిధ గ్రామాలకు చెందిన 120మంది అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# రుణమాఫికి నిధులు విడుదల చేయాలి

### - రైతుల రుణాలను వడ్డీతో ప్రభుత్వం చెల్లించాలి - పోకల

గరిడేపల్లి, మే 19, (ప్రభాతవార్త)



నూతన సచివాలయంలో నిన్న జరిగిన మంత్రిమండలి మొదటి సమావేశంలో రైతుల రుణమాఫి నిధులను విడుదల చేస్తున్నట్లు ప్రకటించకపోవడం రైతులను మో సం చేసినట్లేనని మండల సిపిఐ కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు విమర్శించారు. గరిడేపల్లిలో శుక్రవారం జరిగిన సిపిఐ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతు అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతులకు లక్ష రూపాయలు రుణ మాఫి చేస్తానని హామి ఇచ్చి రైతుల ఓట్లతో గద్దెనెక్కి ఐదు సంవత్సరాలు పూర్తికావస్తున్నా ఇప్పటికి రుణమాఫి అమలుచేయకపోవడం అన్యాయమన్నారు. బ్యాంకులో ఉన్న రుణం తీర్చకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. రైతులకు రుణమాఫిని వడ్డీతో ప్రభుత్వమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. బ్యాంకులో తీసుకున్న రుణాలకు వడ్డీలు పెరిగిపోయి రైతులను బ్యాంకు అధికారులు మొండిబకాయిదారులుగా జాబితా పెట్టి ప్రదర్శిస్తు రైతుల పరువు తీస్తున్నారని తెలిపారు. దీనంతటికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమన్నారు. నూతన సచివాలయంలో జరిగిన మొదటి సమావేశంలో రైతుల సమస్యలపై చర్చించకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం 50వేల రూపాయల రుణ మాఫి చేసినట్లు చెప్పినా బ్యాంకు అధికారులు మాత్రం నిధులు విడుదల కాలేదని మీఖాతాలో జమకాలేదని చెప్తున్నారని తెలపారు. సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు త్రిపురం సుధాకర్‌రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు ఎడ్ల అంజన్‌రెడ్డి, కడియాల అప్పయ్య, వేశాల ఆంజనేయులు, వ్యవసాయ కార్మికసంఘం మండల కార్యదర్శి తాళ్ల తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి కెసిఆర్‌పై కేంద్రం చర్యలు తీసుకోవాలి

*తిరుమలగిరి 19 ప్రభాతవార్త*



తెలంగాణలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కెసిఆర్‌ను ఉపేక్షించకుండా మోడీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి ధారావత్ రవిందర్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఐదు శాతం ఉన్న అగ్రవర్ణాలకు ఐదుగురు పదవిలో ఉన్నారని చెప్పారు. కెసిఆర్ కుటుంబ పాలన సాగిస్తూ ఉద్యమకారులను బయటికి పంపారని చెప్పారు. అవినీతి కెసిఆర్‌పైన గవర్నర్‌తో నివేదిక తెప్పించుకొని కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు., నీళ్లు, నిధులు, నియమకాల పేరుతో తెలంగాణను సాధించుకున్నామని కాళేశ్వరం పేరుతో కోట్ల రూపాయలు దండుకున్నారని నీళ్లు రాలేదని చెప్పారు. నిధులు కేంద్రం నుంచి వచ్చిన 40 శాతం ఖర్చు పెట్టి 60 శాతం కాజేశారని ఆయన ఆరోపించారు. నియమకాలు నిరుద్యోగ భృతి ఇస్తానని నిరుద్యోగులకు మొండి చేయి చూపారన్నారు. కొత్త జిల్లాలు ఏర్పాటు చేసిన ఒక కొత్త పోస్టు కూడా భర్తీ చేయలేదన్నారు. పేపర్ లీకేజీ ల్యాండ్, సాండ్ మాఫియా దందా నడిపిస్తున్నారని ముఖ్యమంత్రి కెసిఆర్ పేదల భూములు లాక్కొని అప్పనంగా తన అనుకూలమైన వారికి అప్పజెప్పుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని జిల్లాలో మంత్రులు, నియోజకవర్గ ఎమ్మెల్యేలు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు. నియంతృత్వ పోకడలకు పాల్పడుతున్న కెసిఆర్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య, మూల వెంకటరెడ్డి, కొండ సోమయ్య, దీనదయాళ్, యాదగిరి, హనుమంతు, సుభాష్‌రెడ్డి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉపకార వేతనాలకు అనంతారం మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపిక

*తిరుమలగిరి 19 ప్రభాతవార్త*





తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలోని అనంతారం మోడల్ స్కూల్ విద్యార్థులు నేషనల్ నిక్స్‌కం మెరిట్ స్కాలర్‌షిప్‌లకు ఎన్ఎంఎంఎస్‌లకు నలుగురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వేముల బాలరాజు ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలకు చెందిన చిన్నూరి సౌమ్య, బాకి శ్రీవల్లి, దారావత్ భానుప్రియ, కోటమర్తి యాకస్వామి ఎంపికయ్యారని ఎంపికైన విద్యార్థులకు 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు ఈ వేతనం పొందుతారని చెప్పారు. సంవత్సరానికి 12 వేలు వస్తుందని ఆయన తెలిపారు.

## ఆదర్శ పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం

*నాగారం 19 ప్రభాతవార్త*

నాగారం మండల పరిధిలోని పసునూరు ఆదర్శ పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ కుంట రమేష్ తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపిసి, బైపిసి, ఎంఈసి, సిఈసిలలో 40 సీట్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకోవాల్సిన విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా గాని లేదా నేరుగా కళాశాల వద్ద అప్లై చేసుకొని అడ్మిషన్ పొందాలని అన్నారు. ఆదర్శ కళాశాలలో అమ్మాయిలకు హాస్టల్ వసతి కలదని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## సిఎం కప్ విజేతలకు బహుమతులు అందజేత

*నాగారం 19 ప్రభాతవార్త*



నాగారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మే 15, 16, 17 తేదిలలో నిర్వహించిన సిఎం కప్ క్రీడల్లో గెలుపొందిన విజేతలకు శుక్రవారం ఎంపిపి కూరం మణి వెంకన్న బహుమతులు అందజేశారు. అథ్లెటిక్స్‌లో 100 మీటర్ల పరుగు పందెంలో మొదటి బహుమతి సిహెచ్.మణికంఠ, 400 మీటర్ల పరుగు పందెంలో మొదటి బహుమతి శివకుమార్, వాలీబాల్‌లో నాగారం జట్టు ప్రథమ స్థానం సాధించగా ఖోఖోలో పస్తాల జట్టు ప్రథమస్థానం సాధించింది. కబడ్డీలో నాగారం జట్టు ప్రథమ స్థానం సాధించింది. ఈ సందర్భంగా విజేతలకు సిఎం కప్ మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. మండలస్థాయిలో గెలుపొందిన వారు మే 22న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే పోటీల్లో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిచంద్రప్రసాద్, ఎంపిడిఒ శోభరాణి, ఎంఈఓ బాలునాయక్, హెచ్ఎం వెంకన్న, సూపరిండెంట్ ముత్తయ్య, పిఈటీలు నవీన్, మహేష్, వివిధ గ్రామాల కార్యదర్శులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఎం ఆధ్వర్యంలో సుందరయ్య వర్ధంతి

*నాగారం 19 ప్రభాతవార్త*



మండల పరిధిలోని నాగారం బంగ్లాలో సిపిఐ ఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఐ ఎం మండల కార్యదర్శి కడియం కుమార్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం పేద ప్రజల వెట్టిచాకిరి నుండి విముక్తి కోసం పోరాడిన మహనీయుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్ గూడపూరి వెంకటేశ్వర్లు, సిఐటియు కార్యదర్శి రామదాసు, సంతోష్, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

*నాగారం 19 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఆర్ఏలను రెగ్యులరైజ్ చేస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో నాగారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం సిఎం కెసిఆర్, విద్యుత్ శాఖ మాత్యులు గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, తుంగతుర్తి శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ చిత్రపటాలకు నాగారం మండల విఆర్ఏల సంఘం మండల అధ్యక్షుడు దాసరి రమేష్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో అశోక్, పరుశరాములు, అనిత, మహేశ్వరి, సరిత, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుందరయ్య వర్ధంతి

*తిరుమలగిరి 19 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండల కేంద్రంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ ఉప్పలయ్య, మండల నాయకులు కడెం లింగయ్య, సత్యనారాయణరెడిన, కడారి లింగయ్య, సోమయ్య, లక్ష్మి, సామాజిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, ఎంఎస్‌పి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కందుకూరి సోమయ్య, భిక్షం, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

*తిరుమలగిరి 19 ప్రభాతవార్త*



రాష్ట్ర కొత్త సచివాలయంలో మొదటగా జరిగిన క్యాబినేట్ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2300 మంది విఆర్ఏలకు పే స్కేల్ క్యాబినేట్ ఆమోదం తెలిపిన సందర్భంగా మున్సిపాల్టీ కేంద్రంలో తెలంగాణ చౌరస్తాలో సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఏ జిల్లా జెఏసి ప్రధాన కార్యదర్శి నాగమల్లేష్, మండల అధ్యక్షుడు వెంకన్న, ప్రశాంత్, అనిత, గణపతి, లక్ష్మయ్య, క్రాంతి, యాదమ్మ, సత్తయ్య, రాములు, ఆగేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాల్టీలో పారిశుద్ధ్య కార్యక్రమం

*తిరుమలగిరి 19 ప్రభాతవార్త*



పారిశుద్ధ్య వారోత్సవాలలో భాగంగా 19 నుండి 27 వరకు వీధులలో మోరీలు చెత్త చెదారం లేకుండా పారిశుద్దధ్య కార్యక్రమాలు చేపడు తున్నామని మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను చెప్పారు. శుక్రవారం మున్సిపాల్టీలోని 8వ వార్డు అనంతారం, 9వ వార్డు నందాపురంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురికి కాలువలు శుభ్రపరచడం, కంపచెట్లు తొలగించే పనులు చేస్తున్నామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ శాగంటి అనసూయ రాములు, రేణుక, వార్డు ఆఫీసర్ మల్సూరు అలీ, సోమయ్య, మేనేజర్ బుచ్చిబాబు, సానిటరి ఇన్స్‌పెక్టర్ లక్ష్మణ్, మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే వీరేశం ఆర్థిక సహాయం

*చిట్యాల, మే 19 ప్రభాతవార్త*



మున్సిపాలిటీలోని ఏడవ వార్డుకు చెందిన జోగు లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం రూ. 5 వేల ఆర్థిక సహాయం పంపించారు. మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు కాటం వెంకన్న, మాజీ ఎంపిటిసి ఎద్దులపూరి కృష్ణ, గంటపాక స్వామి, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, పాటి దివాకర్‌రెడ్డి, తాడూరి చంద్రం, కొనసం అశోక్, కొల్లోజు శ్రీనివాస్, జిట్టా భిక్షం, జిట్టా రవి, అమరోజు మదన్‌లు ఉన్నారు.

## ఇసుక ట్రాక్టర్‌ల పట్టివేత

*కనగల్, మే 19 ప్రభాతవార్త*



అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుబడి చేసి కేసు నమోదు చేసి సీజ్ చేసినట్లు ఎస్ఐ నగేష్ తెలిపారు. పులిమామిడికి చెందిన ట్రాక్టర్ యజమాను లైన పగిల్ల యాదగిరి, బొమ్మపాల రాములు, దేప సైదిరెడ్డి, సురేందర్‌రెడ్డిలు పులిమామిడి వాగు నుండి అక్రమంగా ఇసుకను ట్రాక్టర్లలో చిన్న మాధారం మీదుగా నల్లగొండకు తరలిస్తుండగా పట్టుబడి చేసి నిందితులు, ట్రాక్టర్లపై కేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు.

# టిడిపి మినీ మహానాడును జయప్రదం చేయాలి

*కోదాడ టౌన్, మే 19 ప్రభాతవార్త*

టిడిపి వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకారామారావు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 22న మిర్యాలగూడలో నిర్వహించే టిడిపి మినీ మహానాడును జయప్రదం చేయాలని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ టిడిపి కోఆర్డినేటర్ ఒరుగంటి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మినీ మహానాడుకు నియోజకవర్గం నుండి 50 వాహనాల్లో సుమారు 500 మంది నాయకులు, కార్యకర్తలను తరలించేలా మండల కన్వీనర్లు తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని మినీ మహానాడును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి బయ్యా నారాయణ, ఆయా



మండలాల కన్వీనర్లు గుండు నాగేశ్వరరావు, నాదెళ్ల గోపాలరావు, సాతులూరి గురవయ్య, చాపల శ్రీనివాసరావు, గౌని శ్రీనివాస్‌గౌడ్, వివేక్, బొబ్బిలి శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, టేకుమట్ల దుర్గారావు, వనపర్తి నాగేశ్వరరావు, అమరారపు శ్రీమన్నారాయణ, వేట అశోక్, కోలేటి యాదగిరి, ఉపేందర్, రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శం

*కోదాడ రూరల్, మే 19 ప్రభాతవార్త*

కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శనమని కూచిపూడి ఎంపిటిసి శంకరశెట్టి కోటేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కూచిపూడి త ండా గ్రామంలో ఏర్పాటు చేసిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీవో తుమ్మల నాగేశ్వరరావు, సర్పంచ్ భూక్యా సైదాలతో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేత్ర సంబం ధిత వా ్యధులను నయం చేసేందుకు గాను తెలంగాణ రా ష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. కంటి వెలుగు పథకం ద్వారా అవసరమైన వారికి ఉచిత కళ్లద్దాలు, మందులు పంపిణీ చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. వయస్సు రీత్యా 50 సంవత ్సరాలు దాటిన వారు, నేత్ర సమస్యలు ఉన్న వారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో



డాక్టర్ వాణి శివప్రియ, హేమంత్, డీఈవో సుజాత, ఎఎన్ఎం సంతోషమ్మ, ఆశా వర్కర్లు అన్నమ్మ, పద్మ, సువార్త, సుశీల, అలివేలు, గ్రామపంచాయితీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

*నడిగూడెం, మే 19 ప్రభాతవార్త*



విఆర్ఎల సర్వీస్‌ను క్రమబద్ధీకరిస్తామని రాష్ట్ర కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి హామీ ఇవ్వడంతో మండలంలోని విఆర్ఎలు శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర ్భ ంగా మండల విఆర్ఎల సంఘం అధ్యక్షుడు బండారు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎంతో కాలంగా సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. గతంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నిలుపుకున్నారన్నారు. సమ్మె కాలంలో తాము కోరిన డిమాండ్‌లు అన్నీ అమలు చేయాలని కోరారు. సర్వీస్ క్రమబద్ధీకరణ పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎలు సామ్రాజ్యం, భద్రయ్య, వెంకమ్మ, నాగమ్మ, సత్యం, పల్లపు శ్రీను, నేలమర్రి శ్రీను, పరమానందం, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ - I స్టడీ మెటీరియల్ పంపిణీ

*మునగాల, మే 19 ప్రభాతవార్త*



మండల పరిధిలోని రేపాల గ్రామానికి బిఆర్ఎస్ నాయకులు బెజవాడ సీతారాములు కుమారుడు బెజవాడ శ్రవణ్‌కుమార్ పుట్టిన రోజు సందర్భంగా గ్రామంలోని ఎస్సీ కాలనీలో గ్రూప్ - 1కు ప్రిపేరయ్యే అభ్యర్థులకు శుక్రవారం గ్రూప్ - 1 స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

## సుందరయ్య ఆశయాలు నేటి తరానికి ఆదర్శం

*నడిగూడెం, మే 19 ప్రభాతవార్త*



సా ్వతంత్ర్య సమరయోధుడు, దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్య నారాయణ మాట్లాడుతూ ఆయన ఆశయాలు నేటి తరానికి ఆదర్శ ప్రాయమన్నారు. పేద ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరు సాగించారన్నారు. వ్యవసాయ కార్మిక సంఘాన్ని స్థాపించి సమస్యల సాధ నకు ఉద్యమించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కొరట్ల శ్రీనివాస్, బీరవల్లి సుధాకర్‌రెడ్డి, కాసాని కిషోర్, అనంతుల కృష్ణయ్య, మల్లెల వెంకన్న, నాగార్జున, శ్యామ్, తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

## బెట్టింగ్‌లకు పాల్పడుతున్న యువకులపై చొరవ తీసుకోవాలి

*మునగాల, మే 19 ప్రభాతవార్త*

ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్న యువకులపై తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి కాసర్ల రాజేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు వస్తాయన్న ఆశతో యువకులు బెట్టింగ్‌లకు పాల్పడుతూ తగిన నగదును సరైన సమయానికి కట్టలేక తీవ్ర ఒత్తిడికి గురై బలవన్మరణానికి పాల్పడి తల్లిదండ్రులకు దు:ఖాన్ని మిగిలిస్తున్నారన్నారు. యువత బెటి ్టంగ్‌లకు పాల్పడకుండా పోలీసులు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అలాగే బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

*కోదాడ టౌన్, మే 19 ప్రభాతవార్త*



విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మాజీ ఎమ్మెల్యే నల మాద పద్మావతిరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని సీసీరెడ్డి పాఠశాలలో కోదాడ బాస్కెట్‌బాల్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి ఓపెన్ టు ఆల్ బాస్కెట్‌బాల్ పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి ఉన్నత విద్య, ఉద్యోగాల్లో క్రీడ కోటాలో రిజర్వేషన్స్‌తో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చన్నారు. క్రీడలతో ఐక్యత, స్నేహభావం కలుగుతుందన్నారు. క్రీడాకారులకు, క్రీడారంగాన్ని ప్రోత్సహించేందుకు ఎల్లవేళలా తన సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి లక్ష్మీనారాయణరెడ్డి, కందుల కోటేశ్వరరావు, షాబుద్దీన్, కర్రి సుబ్బారావు, కంబాల ప్రసాద్, బాబా, క్లబ్ అధ్యక్షుడు లాం దేవరాజ్, కార్యదర్శి అర్జున్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు వినయ్, సాయి, ప్రభాస్, విజయ్, హేమంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ చేరికలు

*కోదాడ రూరల్, మే 19 ప్రభాతవార్త*



మండల పరిధిలోని రెడ్లకుంట, గుడిబండ గ్రామాల నుండి బిఆర్ఎస్ పార్టీకి చెందిన యాదవ్ సామాజిక వర్గానికి చెందిన మూడు కుటుంబాలకు చెందిన 20 మంది కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పట్టణంలోని గుడుగుంట్ల ఫంక్షన్ హాల్‌లో జరిగిన కాంగ్రెస్ సన్నాహక సమావేశంలో టిపిసిసి మాజీ అధ్యక్షుడు, ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి సమక్షంలో వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, గంగవరపు లక్ష్మణ్‌రావు, రేవూరి వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు. కాగా అమరబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, మెండే చిన్న శ్రీనివాస్‌యాదవ్, అమరబోయిన రాముడు యాదవ్, గుడిబండకు చెందిన బిజెపికి చెందిన ఎరగాని నాగశేషుగౌడ్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## సుందరయ్య ఆశయాలు నేటి తరానికి ఆదర్శం

*మునగాల, మే 19 ప్రభాతవార్త*



సా ్వతంత్ర్య సమరయోధుడు, దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు, మేదరమెట్ల వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ ఆయన ఆశయాలు నేటి తరానికి ఆదర్శప్రాయమన్నారు. పేద ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరు సాగించారన్నారు. వ్యవసాయ కార్మిక సంఘాన్ని స్థాపించి సమస్యల సాధనకు ఉద్యమించారన్నారు. ఈ కార్యక్రమంలో దేవరం వెంకటరెడ్డి, చందా చంద్రయ్య, బచ్చలకూరి స్వరాజ్యం, వీరబోయిన వెంకన్న, ఎస్‌కె సైదా, స్టాలిన్‌రెడ్డి, సతీష్, రమేష్, మల్లారెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

*కోదాడ టౌన్, మే 19 ప్రభాతవార్త*



విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని సీసీరెడ్డి పాఠశాలలో కోదాడ బాస్కెట్‌బాల్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి ఓపెన్ టు ఆల్ బాస్కెట్‌బాల్ పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి ఉన్నత విద్య, ఉద్యోగాల్లో క్రీడ కోటాలో రిజర్వేషన్స్‌తో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చున్నారు. క్రీడలతో ఐక్యత, స్నేహభావం కలుగుతుందన్నారు. క్రీడాకారులకు, క్రీడారంగాన్ని ప్రోత్సహించేందుకు ఎల్లవేళలా తన సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి లక్ష్మీనారాయణ ఒడ్డి, కందుల కోటేశ్వరరావు, షాబుద్దీన్, కర్రి సుబ్బారావు, కంబాల ప్రసాద్, బాబా, క్లబ్ అధ్యక్షుడు లాం దేవరాజ్, కార్యదర్శి అర్జున్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు వినయ్, సాయి, ప్రభాస్, విజయ్, హేమంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ చేరికలు

*కోదాడ రూరల్, మే 19 ప్రభాతవార్త*



మండల పరిధిలోని రెడ్లకుంట, గుడిబండ గ్రామాల నుండి బిఆర్ఎస్ పార్టీకి చెందిన యాదవ్ సామాజిక వర్గానికి చెందిన మూడు కుటుంబాలకు చెందిన 20 మంది కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పట్టణంలోని గుడుగుంట్ల ఫంక్షన్ హాల్‌లో జరిగిన కాంగ్రెస్ సన్నాహక సమావేశంలో టిపిసిసి మాజీ అధ్యక్షుడు, ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి సమక్షంలో వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, గంగవరపు లక్ష్మణ్‌రావు, రేవూరి వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు. కాగా అమరబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, మెండే చిన్న శ్రీనివాస్‌యాదవ్, అమరబోయిన రాముడు యాదవ్, గుడిబండకు చెందిన బిజెపికి చెందిన ఎరగాని నాగేషుగౌడ్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## తహసీల్దార్‌గా భాద్యతలు స్వీకరించిన దేవులపల్లి వెంకటేశ్వర్లు

*మర్రిగూడ, మే 19 ప్రభాతవార్త*



మర్రిగూడ మండల తహసీల్దార్‌గా దేవులపల్లి వెంకటేశ్వర్లు శుక్రవారం కార్యాలయంలో భాద్యతలు స్వీకరించారు. ఇంచార్జి తహసీల్దార్ తారక రామన్ ఆయనకు భాద్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు. ముందుగా కార్యాలయ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

## విత్తన దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు

*మర్రిగూడ, మే 19 ప్రభాతవార్త*



మండలంలోని మన గ్రోమోర్ సెంటర్, శ్రీ వెంకటేశ్వర ఫర్టిలైజర్, విత్తన దుకాణాలను శుక్రవారం మండల వ్యవసాయాధికారిణి స్ప ందన, ఎస్ఐ రంగారెడ్డిల ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. మండలంలోని విత్తన దుకాణాలను తనిఖీ చేసి స్టాక్ బుక్స్, ఇన్‌వాయిస్, విత్తనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీలర్లు నాణ్యమైన పత్తి విత్తనాలను రైతులకు విక్రయించాలని ఆదేశించారు. అదే విధంగా రైతులు కూడా లైసెన్స్ కలిగిన షాపుల వద్ద నుండి మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు. తనిఖీలలో భాగంగా నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదే విధంగా రైతులు కూడా అనుమతి పొందిన దుకాణాలలో మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

*మర్రిగూడ, మే 19 ప్రభాతవార్త*



విఆర్ఎల సర్వీస్‌ను క్రమబద్ధీకరిస్తామని రాష్ట్ర కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి హామీ ఇవ్వడంతో మండలంలోని విఆర్ఎలు శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర ్బ ంగా పలువురు విఆర్ఏలు మాట్లాడుతూ ఎంతో కాలంగా సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. గతంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నిలుపుకున్నారన్నారు. సమ్మె కాలంలో తాము కోరిన డిమాండ్‌లు అన్నీ అమలు చేయాలని కోరారు. సర్వీస్ క్రమబద్ధీకరణ పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఏలు పిట్టల పాండు, బుచ్చయ్య, జంగయ్య, లాలయ్య, సాయిలు, ఎద్దుల సుగుణమ్మ, అలివేలు, మంగమ్మ, రాములు తదితరులు పాల్గొన్నారు.

## వీవోఏల రాస్తారోకో

*మర్రిగూడ, మే 19 ప్రభాతవార్త*



సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వివోఏలు గత కొన్ని రోజులుగా చేస్తున్న రిలే నిరహార దీక్షల్లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. వివోఏలను రెగ్యులర్ చేయాలని, ఉద్యోగ భ ద్రత కల్పించాలని, సర్వీస్ క్రమబద్ధీకరించాలని, కనీస వేతనం అందించాలని గత నెల రోజులు వివోఏలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమని వివోఓల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు రంగినేని చంద్రకళ, గంట మంజుల అన్నారు. ప్రభుత్వం వెంటనే స ్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మెను కొనసాగిస్తామన్నారు. వివోఏల రాస్తారోకో ట్రాఫిక్ భారీగా నిలిచిపోయింది. ఈ కార్యక్రమంలో పానుగంటి పద్మ, బుసిరెడ్డి, యాదవరెడ్డి, యాస మానస, డబ్బు జ్యోతి, నక్క సిరియాల, బరిగల బుగ్గ రాములు, అయితగోని సుమలత, ఈదులకంటి కరుణ, సరిత, ఏంజాల శిరీష, మేడిపల్లి భాగ ్యలక్ష్మి, కొడాల కల్పన, మాదగోని యమున, వనజ తదితరులు పాల్గొన్నారు.

## సుందరయ్య ఆశయాలు నేటి తరానికి ఆదర్శం

*మర్రిగూడ, మే 19 ప్రభాతవార్త*



సా ్వతంత్ర్య సమరయోధుడు, దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని శుక్రవారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల సిపిఎం కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ ఆయన ఆశయాలు నేటి తరానికి ఆదర్శప్రాయమన్నారు. పేద ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరు సాగించారన్నారు. వ్యవసాయ కార్మిక సంఘాన్ని స్థాపించి సమస్యల సాధనకు ఉద్యమించారన్నారు. అదే విధంగా వివోఏల సమ్మె శిబిరం వద్ద కూడా సుందరయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల సహాయ కార్యదర్శి నీలకంఠం రాములు, మండల కమిటీ సభ్యులు కొట్ట ం యాదయ్య, మైల సత్తయ్య, గడగోటి వెంకటేష్, వివోఓల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు రంగినేని చంద్రకళ, గంట మంజుల, పానుగంటి పద్మ, బుసిరెడ్డి, యాదవరెడ్డి, యాస మానస, డబ్బు జ్యోతి, నక్క సిరియాల, బరిగల బుగ్గ రాములు, అయితగోని సుమలత, ఈదులకంటి కరుణ, సరిత, ఏంజాల శిరీష, మేడిపల్లి భాగ ్యలక్ష్మి, కొడాల కల్పన, మాదగోని యమున, వనజ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అధికారులు

*మర్రిగూడ, మే 19 ప్రభాతవార్త*



మండలంలోని ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల వ్యవసాయాధికారిణి స్పందన, ఎస్ఐ రంగారెడ్డిలు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భ ంగా రైతులను వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తుందని, రైతులెవరూ భయాందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు క్రమపద్ధతిలో రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

*నిడమనూరు, మే 19 ప్రభాతవార్త*



విఆర్ఎల సర్వీస్‌ను క్రమబద్ధీకరిస్తామని రాష్ట్ర కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి హామీ ఇవ్వడంతో మండలంలోని విఆర్ఎలు శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం నిర్వహించారు. గతంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నిలుపుకున్నారని, సమ్మె కాలంలో తాము కోరిన డిమాండ్‌లు అన్నీ అమలు చేయాలని కోరారు. సర్వీస్ క్రమబద్ధీకరణ పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎలు చిలుముల రాజు, సోమయ్య, మట్టయ్య,నయీం తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు విజయవంతం

*హుజూర్‌నగర్‌టౌన్ మే 19 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత ్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమం హుజూర్‌నగర్ మున్సిపాల్టీ రిధిలో జనవరి 18నుండి నేటి వరకు వివిధ వార్డులలో విజయవంతంగా నిర్వహించి నేటితో ముగిసినట్లు హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్‌పర ్సన్ గెల్లి అర ్చన రవి తెలిపారు. హుజూర్‌నగర్ మున్సిపాల్టీపరిధిలో తమ టీంద్వారా17 వార్డులలో 10,331 మందిని పరీక్షించి 2172 మందికి నిర్ధారించిన కంటి అద్దాలను అందజేయడం, 787 మ ందికి ఆర్డర్ ద్వారా కళ్లజోళ్లను అందించి, 1863 మందిని కంటి ఆపరేషన్లకు రిఫర్ చేసినట్లు కంటి వెలుగుక్యాంప్‌కోఆర్డినేటర్ ఇందిరాల రామకృష్ణ తెలియజేశారు. గత ఐదు నెలలుగా హుజూర్‌నగర్ మున్సిపాల్టీలో సేవలందించిన కంటి వెలుగు సిబ్బందికి మున్సిపల్ చైర్‌పర ్సన్ గెల్లి అర్చన రవికుమార్, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు



కృత జ్ఞతలు తెలిపి సన్మానించడం జరిగింది. ఈ కార్య క్రమంలో క్యాంప్ కోఆర్డినేటర్ ఇందిరాల రామకృష్ణ,డాక్టర్ సుష్మ, ఆప్తమెట్రిషియన్ మల్లిక, డాటాఎంట్రీఆపరేటర్ శివ, ఏఎన్ఎంలు హైమావతి, కవిత, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

# వాసవి వనితాక్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ, పెరుగన్నం పంపిణీ

*నేరేడుచర్లటౌన్ మే 19 ప్రభాతవార్త*

ప్రస్తుత వేసవి కాలంలో ప్రయాణీకులకు, వాహనచోదకులకు, ప్రజలకు వేసవితాపం నుండి ఉపశమనం కలిగించడం కోసం నేరేడుచర్లలో శుక్రవారం వాసవి వనితాక్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ, పెరుగన్నం పంపిణీ చేశారు. అమావాస్యరోజు అన్నదానం శ్రేష్టమని మాశెట్టి నారాయణ లక్ష్మమ్మల జ్ఞా ్నపకార్థం ప్రముఖవ్యాపారవేత్త మాశెట్టి లక్ష్మయ్య అంజమ్మ దంపతులు, కొత్త ఆదినారాయణ అనసూర్యమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు పెరుగన్నం, పొలిశెట్టి సోమయ్య నాగలక్ష్మమ్మ జ్ఞాపకార్థం కుమారుడు పొలిశెట్టి వెంకటేశ్వర్లు రేణుక దంపతులు మజ్జిగన్న ం పంపిణీ చేశా రు. ఈ కార్య క్రమంలో వాసవిక్లబ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ శ్రీనివాసరావు, వాసవి వనితాక్లబ్‌ల అధ్యక్షు లు కొత్త లక్ష్మణ్, వీరవెల్లి



శ్రీలత, ప్రధాన కార్యదర్శులు గజ్జల కోటేశ్వరరావు, పొలిశెట్టి సంధ్య, కోశాధికారి ఈగా భాగ్యలక్ష్మి, మాజీ అధ ్యక్షుడు కందిబండ శ్రీనివాసరావు, ఊట్కూరి నటరాజ్, ఉప్పల పుల్లయ్య, పాల్వాయి గోపాల కృష్ణ, వీరవెల్లి కోటేశ్వరరావు, జూలూరి అశోక్, తడకమళ్ల పరమేశం, చంద కిషన్

# జాతీయ ప్రతిభా ఉపకార వేతనానికి ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థిని

*నిడమనూరు, మే 19 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 8వ తరగతి పూర్తి చేసుకున్న ముశం అశ్విత గత సంవత్సరం నవంబర్‌లో నిర్వహించిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ పోటీ పరీక్షలో ఉత్తమ ప్రతిభను కనబర్చి జాతీయ ఉపకార వేతనానికి ఎంపికైంది. ఇందుకు గాను అశ్వితకు 9వ తరగతి నుండి ఇంటర్ సెకండియర్ వరకు ప్రతి సంవత్సరం రూ. 12 వేలు లభించనుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రంజిత, అధ్యాపకులు అశ్వితను అభినందించారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

*మునుగోడు, మే 19 ప్రభాతవార్త*



వ్యవసాయ, పోలీస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో విత్తన దుకాణాలను తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా నిల్వ ఉన్నటువంటి విత ్తనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ ్యవసాయాధికారి ఎం. శ్రీనివాస్‌గౌడ్, ఎస్ఐ డి. సతీష్‌రెడ్ ్డిలు లైసెన్స్‌లను, స్టాక్‌బుక్‌లను పరిశీలించి షాపులో ఉన్న విత్తనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లైసెన్స్ కలిగిన అధీకృత డీలర్లు విత్తన చట్టం ప్రకారం విత్తనాలను కొనుగోలు, నిల్వ చేయాలని ఆదేశించారు. ఇట్టి విషయంలో ఎటువంటి అలసత్వం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదే విధంగా గ్రామాల్లో నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిసినట్లయితే వెంటనే సంబంధిత శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. ఈ తనిఖీలలో ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయం

*హుజూర్‌నగర్ మే 19 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ బిఆర్‌టియు అనుబంధ సంఘం రైస్‌మిల్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమర యోధుడు, దక్షిణ భారత కమ్యూనిస్ట్ ఉద్యమనిర్మాత, సాయుధ రైతాంగ పోరాటయోధుడు, నిస్వార్ధపరుడు, పేద ప్రజల పెన్నిధి కామ్రెడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్మికసంఘ అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్ పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. పట్టణ అధ్యక్షులు చింతకాయల మల్లయ్య, రైస్‌మిల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు నెలగాలి సైదులు, సెక్రటరీ ఎర్రయ్య, లింగయ్య, రైస్‌మిల్ డ్రైవర్స్ యూనియన్ ముఖ్య కార్మికులు, రోజువారీ కూలీ అధ్యక్షురాలు సైదమ్మ, మహిళ కార్మికులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు గృహం దగ్ధం

## - రూ.2.05 లక్షల ఆస్తినష్టం

*నేరేడుచర్లరూరల్ మే 19 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలంలోని వైకుంఠాపురం గ్రామపంచాయితీపరిధిలోగల జానలదిన్న గ్రామంలో తక్కెళ్ల సైదులుకు ెందిన నివాసగృహం శుక్రవారం తెల్లవారుజామున ప్రమాదవశాత్తు దగ్ధమైంది. సుమారు రూ.2.05 లక్షల ఆస్తినష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపారు. గృహంలోని వస్తువులతోపాటు రూ.30వేల నగదు, పశువులదాణా తదితరాలు పూర్తిగా అగ్నికి ఆహుతైనట్లు తెలిపారు. ప్రభుత ్వం ఆర్థికసహాయం అందించి ఆదుకోవాలని బాధిత కుటుంబం కోరుతుంది.

# నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు దిర్శించర్ల విద్యార్థిని ఎంపిక

*నేరేడుచర్లరూరల్ మే 19 ప్రభాతవార్త*



దిరి ్శంచర్ల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థిని దామరచర్ల ప్రణవి నేషనల్ మీన్ ్సకం మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదివే విద్యా ర్థులకు మెరిట్ స్కాలర్‌షిప్ అందించేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన అర్హత పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు తెలిపారు. 9, 10తరగతులతో పాటు ఇంటర్ ్మీడియట్ రెండు సంవత్సరాలు మొత్తంగా 4 సంవత్సరాలు ప్రతి ఏడాది రూ.12వేల చొప్పున స్కాలర్‌షిప్ అందనున్నది. స్కాలర్‌షిప్‌కు ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధా ్యయులు బట్టు మధుతోపాటు ఉపాధ్యాయులు జి.శ్రీదేవి, వి.శ్రీనివాసరావు, జె.శ్రీనివాస్, ఎ.అశోక్‌కుమార్, ఎం.విజయ్‌కుమార్, ఎం.యాదగిరి, ఎన్.కోటిరెడ్డి, సబియా, వెంకటకృష్ణ, శంకర్, విద్యార్థిని ప్రణవి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# ఉద్యమనేత పుచ్చలపల్లికి ఘనంగా నివాళులు

*నేరేడుచర్లటౌన్ మే 19 ప్రభాతవార్త*




భారతదేశ కమ్యూనిస్ట్ ఉద్యమనేత కామ్రెడ్ పుచ్చలపల్లి సుందరయ ్య 38వ వర్ధంతి సందర్భంగా స్థానిక అరిబండిభవన్‌లో సిపిఎం నాయకులు సుందరయ్య చి త్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎంపార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు మాట్లాడుతూ కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాల ప్రాతిపదికన కమ్యూనిస్ట్ పార్టీని నిర్మించాల్సి న అవసరాన్ని గుర్తించిన మొదటి వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అనా ్నరు. ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు కొదమగుండ్ల నగేష్, కుంకు తిరపతయ్య, నీలా రామూ ్మర్తి, వరలక్ష్మి, రుద్రమ్మ, పాతూరి శ్రీనివాసరావు, ముశం నరసింహ, గుగ్గు ఏసు, బొల్లేపల్లి శ్రీను, పటాన్‌జానీ తదితరులు పాల్గొన్నారు.

# సుందరయ్య ఆశయాలను అమలు చేయాలి

*మేళ్ళచెరువు మే 19 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన మేళ్ళచెరువులో శుక్రవారం మండల సిపిఎంశాఖ ఆధ్వర్యంలో కామ్రెడ్ పుచ్చలపల్లి సుందరయ్య38వ వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయన చిత్రపటానికిపూలమాలలువేసి నివాళులర్పించారు. సుందరయ ్య పవిత్ర ఆశయాలను అమలు చేసేందుకు ప్రతి ఒక ్కరు శ్రద్ధతోకృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలలో మండల కార్యదర్శి వట్టెపు సైదులు, జంగాల పుల్లయ్య, గుండు సైదులు, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, శంభయ ్య, దుర్గయ్య, వెంకన్న, సైదా, రవి, నవీన్, సాయి, గోపితోపాటు అన్ని గ్రామాల నాయకులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

*హాలియా, ప్రభాతవార్త. మే 19:*

ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి అనుముల మండల వీఆర్ఏలు శుక్రవారం పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా వీఆర్ఏలకు పే స్కేల్, రెగ్యులైజేషన్ చేసేందుకు క్యాబినెట్‌లో ఆమోదించినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు వీఆర్ఏలు తెలిపారు. కార్యక్రమంలో అనుముల మండల అధ్యక్షులు బూరుగు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాక్షులు బర్పటి అంజనేయులు, రేణుక, ప్రవీణ్, తిక్కల వెంకటేశం, మరగలి రజిని, బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలన్ని ప్రజలకు సకాలంలో అందించాలి

## -ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి



**భువనగిరి, ప్రభాతవార్త :**

ప్రభుత్వం అందించే సంక్షేమ అభివృద్ధి పనులు ప్రజలకు సకాలంలో అందించాలని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని స్టేట్ ఛాంబర్‌లో జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ థివారీతో కలిసి అన్ని శాఖల జిల్లా అదికారులతో శాఖల వారీగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విప్, మాట్లాడుతూ .. జిల్లాలో ఎస్సీ, బీసీ, మైనార్టీ, ట్రైబల్ వెల్ఫేర్ శాఖలతో సమీక్షిస్తూ హస్టల్స్‌లో విద్యార్థిని విద్యార్థులు ఎంతమంది ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. 2023 -24 అకాడమిక్ సంవత్సరం మొదలువుతన్నందున సంక్షేమ హస్టల్స్‌లో, గురుకుల పాఠశాలలో అవసరమైన సదుపాయాలు కల్పించి పిల్లలకు ఇబ్బంది కలుగకుండా చూడాలని అన్నారు. మన జిల్లాలో గురుకులాలు మంచిగా నడుస్తున్నాయని, వారి యొక్క హాజరుశాతం, ఫలితాలు కూడా చాలా బాగున్నాయని అన్నారు. సర్వేల్ పాఠశాల తరువాత రాజాపేటలోని ఎస్సీ గురుకుల పాఠశాల పేరు గాంచినది అని అన్నారు. పిల్లలకు పరీక్షల భయం లేకుండా ముందుగా స్నేహ పూర్వకంగా ఉండే పరీక్షలు పెట్టాలని, అడ్మిషన్స్ వచ్చిన వారే కాకుండా అడ్మిషన్ కోసం ఎదురుచూస్తున్న వారిని కూడా గుర్తించి వారికి అవకాశం కల్పించాలని కోరారు. జిల్లా వ్యవసాయ శాఖ ద్వారా 2014 -2015 యాసంగి పంటలో పోల్చుకుంటే ఇప్పుడు యాసంగి పంటలు చాలా మందిగా పండిస్తున్నారని, ఆలేరులో 2014 లో 16వేల ఎకరాలు యాసంగి పంట పండితే అదే ఇప్పుడు 1 లక్ష 16వేల యాసంగి పంట పండుతుందని దీనికి ఇది చాలా సంతోషకరంగా ఉందని ఆమె జిల్లా వ్యవసాయ అధికారికి అభినందనలు తెలిపారు. ప్రతి రైతు వేదికలలో రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు, అవగాహన కల్పించేందుకు మంగళ, బుధవారాల్లో రైతు సభలు నడపాలని, మండల వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని అన్నారు. పంట మార్పిడి గురించి రైతులకు వివరించి వారికి అవగాహన కల్పించాలని, రైతులు పంట పండించే స్థలం కాకుండా ఇంకా ఖాళీగా ఉన్న స్థలం ఉండే వాటిని గుర్తించి అధిక లాభాలు వచ్చే పంటలు పామాయిల్, సీతాఫలలం తదుపరి పంటలు వేసేలా రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. జిల్లాలో ఎక్కడ కూడా నకిలీ విత్తనాలను అమ్మకుండా అమ్మిన వారిపై కేసులు పెట్టాలని ఆదేశించారు. రైతు బంధు ఎంతమంది ఉన్నారో రైతు భీమా కూడా అంత మంది ఉండేలా అవగాహన కల్పించి ఎన్రోల్ చేయించాలని అన్నారు. జిల్లాలో పంట నష్టపోయిన రైతుల వివరాలు రైతు వేదిక నోటీస్ బోర్డులో పెట్టాలని, వారికి డబ్బులు కూడా ప్రభుత్వం త్వరలో జమ చేస్తుందని తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో లారీలో వచ్చే ధాన్యం వెంటనే మిల్లులో అన్‌లోడ్ చేయించి వెంటనే రైతు యొక్క వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, తద్వారా రైతులకు త్వరగా వారి వారి ఖాతాలలో డబ్బులు జమ అయ్యేలా చూడాలని అన్నారు. గొర్ల కాపర్లకు 1 లక్ష 30వేల రూపాయల సబ్సిడీ ఇస్తున్నారని, వారికి అవగాహన కల్పించాలని, లబ్ధిదారులు ఎంతమంది డీడీలు కట్టారో వాళ్ళకు గొర్ల పంపిణీ చేయాలని సూచించారు. పాసు జీవాలను సమయానికి వ్యాక్సినేషన్ ఇవ్వాలని ఆదేవించారు. మున్సిపాలిటీ మిషన్‌భగీరథ నీరు ప్రజలకు సకాలంలో ఇచ్చి వారికి ఇబ్బంది కలుగకుండా చూడాలని, ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. జిల్లాలో అంగన్‌వాడీ సెంటర్‌లలో ఖాళీతగా ఉన్న పోస్టులకు వెంటనే కలెక్టర్ అనుమతితో నోటిఫికేషన్ విడుదల చేయాలని, పిల్లను అంగన్‌వాడీలో చేర్పించాలని, గర్భిణీ స్త్రీలకు సరైన పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో పాఠశాలలో అకడమిక్ ఇయర్ మొదలవుతున్నందున పిల్లలకు బుక్స్, యూనిఫాం సకాలంలో అందజేయాలని, జిల్లా విద్యశాఖ అధికారి మాట్లాడుతూ .. జిల్లాకు ఇప్పటి వరకు సుమారు 3లక్షల 30 వేల పాఠ్య పుస్తకాలు రావాల్సిందిగా 2లక్షల 46వేల పుస్తకాలు వచ్చాయని తెలుపగా వాటిని పాఠశాలలకు సకాలంంలో పిల్లలకు అందేలా చూడాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మన ఈరు మన బడి కార్యక్రమంలో భాగంగా కాంపౌండ్ వాల్స్, త్రాగునీరు, ఎలక్ట్రిసిటీ తదుపరి పనులు ఎక్కడ కూడా పెండింగ్‌లో ఉంచకుండా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కేసిఆర్ న్యూట్రిషన్ కిట్ కూడా అందిస్తున్నందున ప్రభుత్వం ఏ ఖర్చు లేకుండా అన్ని వసతులు కల్పిస్తున్నందున వాటిని సద్వినియోగం చేసుకుని స్త్రీ శిశు సంక్షేమ శాఖ సమన్వయంతో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో సేవలు పెరిగేలా ఊడాలని, అంబులెన్స్‌లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, రోగులకు వైద్యులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని తెలిపారు. తదుపరి ప్రజాదర్బార్‌లో వచ్చే ధరఖాస్తులు ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని అన్ని శాఖల జిల్లా అధికారులకు ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నత్తనడకన క్రీడా ప్రాంగణాలు

## మూడు ప్రాంగణాల నిర్మాణం పూర్తి

## పట్టని అధికారులు

**నడిగూడెం, మే 19 ప్రభాతవార్త**

తెలంగాణ ప్రభుత్వం గ్రామాల్లో క్రీడా ప్రాంగణాల నిర్మాణం ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గాను క్రీడా ప్రాంగణాలను మంజూరు చేసింది. 2022, జూన్ 2న ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా ప్రాంగణాల ప్రారంభోత్సవానికి శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ ఉద్దేశ్యం మంచిదే అయినప్పటికీ ఆచరణలో కార్యరూపం దాల్చడం లేదు. దీంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. నడిగూడెం మండలానికి 17 క్రీడా ప్రాంగణాలు మంజూరు అయ్యాయి. ఇప్పటి వరకు కేవలం మూడు ప్రా ంగణాల నిర్మాణం మాత్రమే పూర్తి అయ్యాయి. మిగిలినవి ప్రగతిలో ఉన్నాయని అధికారులు అంటున్నారు. వీటి నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కూడా విడుదల చేసింది. ప్రభుత్వ స్థలాలను కేటాయించగా క్రీడా ప్రాంగణాల నిర్మాణం చేపట్టారు. కొన్నింటికి ఎకరం, మరికొన్నింటికి అర ఎకరం స్థలాలను కేటాయించారు. స్థలాల ప్రకారం నిధులు విడుదల చేశారు. మండలంలోని కొన్ని క్రీడా ప్రాంగణాలకు రూ. 1.87 లక్షలు, మరి కొన్నింటికి రూ. 2 లక్షలు, రూ. 4 లక్షలు మంజూరైనట్లు అధికారులు తెలిపారు. మండలంలోని కాగితరామచంద్రాపురం, కరివిరాల, చెన్నకేశవాపురం గ్రామాల్లో మాత్రమే ప్రాంగణాల నిర్మాణం పూర్తి అయింది. బృందావనపురం, చాకిరాల గ్రామాల్లో నేటికీ స్థలాల కేటాయింపు జరగలదేదు. ఎఖా ్లస్ఖాన్‌పేటలో స్థలం కేటాయించి వదిలేశారు. ఈకెపేట తండాలో స్థలం గుర్తించలేదు. వెంకట్రాంపురం, నడిగూడెంలో పనులు ప్రగతిలో ఉన్నటు ్ల అధికారులు పేర్కొంటున్నారు. నారాయణపుర ంలో స్థల వివాదం ఏర్పడింది. దీంతో నేటికీ స్థలాన్ని గుర్తించలేదు. రామాపురం గ్రామ పరిస్థితి అదే విధంగా ఉంది. రత్నవరం, తెల్లబెల్లి, వల్లాపురం గ్రామాల్లో పనులు నత్తనడకన సాగుతున్నాయి.




సిరిపురం గ్రామంలో స్థల వివాదంతో పనులు ప్రారంభించలేదు. వాలీబాల్, కబడ్డి, ఖోఖో, లాంగ్‌జంప్, సింగిల్, డబుల్ బార్ తదితర క్రీడల నిర్వహణకు ఈ ప్రాంగణాలను మంజూరు చేయగా మండలంలో పనులు నత్తనడకన సాగుతున్నాయి. అధికారులు కూడా వీటి నిర్మాణ విషయంలో పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. జిల్లా అధికారులు కూడా అంతగా దృష్టి సారించకపోవడంతో పనులపై పర్యవేక్షణ కొరవడింది. ఇదిలా ఉండగా క్రీడలకు సంబంధించిన మెటీరియల్ కొనుగోలుకు ప్రభుత్వం కేటాయించిన నిధులు తక్కువగా ఉంది. మార్కెట్‌లో ధరలు ఎక్కువగా ఉండడంతో ప్రభుత్వం మంజూరు చేసిన బడ్జెట్ సరిపోవడం లేదని పలువురు ప్రజాప్రతినిధులు అంటున్నారు. దీంతో క్రీడా ప్రాంగణాల పనులు చేపట్టేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. నష్టానికి ఎలా నిర్మాణం చేస్తామని వారు అంటున్నారు. దీనికి తోడు స్థల సమస్యలు కూడా ఎక్కువగా ఉన్నాయి. ఏది ఏమైనప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోకపోతే మండలంలో క్రీడా ప్రాంగణాల నిరా ్మణం ముందుకు సాగే పరిస్థితి కనిపించడం లేదు. తదా ్వరా ప్రభుత ్వ లక్ష్యం నెరవేరకపోగా గ్రామీణ క్రీడాకారుల ఆశలు నీరుగారనున్నాయి.

# వంటా వార్పుతో వీవోఏల నిరసన

**చిట్యాల, మే 19 ప్రభాతవార్త**



ఐకెపీ వీవోఏలు గత 33 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోవడాన్ని నిరసిస్తూ శుక్రవారం వంటావార్పుతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వీవోఏలు బతుకమ్మ ఆట ఆడుతూ రాత్రి బస చేస్తూ తమ నిరసన తెలుపుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ ఎండలు తీ వ్రంగా ఉన్నా 33 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల మందికి పైగా సమ్మె చేస్తున్నా ఉద్యోగుల పట్ల ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని విమర్శించారు. తక్షణమే సమస్యలను పరిష ్కరించాలని లేని పక్షంలో ఈ నెల 22న జిల్లా కలెక్టరేట్‌ల ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకురాలు ఎద్దుల లక్ష్మి, గుడిసె సువర్ణ, వడ్డేగాని విజయ, ఏరుకొండ వెంకన్న, అద్దెల ఉమ, వలందాసు కవిత, గుడిసె పద్మ, బూరుగు జ్యోతి, పాకాల సత్యనారాయణ, దేశపాక సత్తమ్మ, వనజాకుమారి, చింతకింది సుమతి, అంతటి వినోద, వడ్డేపల్లి రాణి తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రీషుని సేవలో సినీ నటుడు సాయికుమార్

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**

యాదాద్రి లక్ష్మీనరసింహాస్వామి వారిని శుక్రవారం తెలుగు సినీ నటుడు సాయికుమార్ కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం దేవస్థాన పరిసరాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

